


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శుక్రవారం | 20 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 9


## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని గురువారం ఘనంగా నిర్వ హించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. శివాజీ ఉత్సవ మూర్తితో బైక్ ర్యాలీలు నిర్వహించారు. యువకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శాంతి భద్రతల దృష్ట్యా పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారు.

వివరాలు లోపలి పేజీల్లో...



## విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి

పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

8

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం కల్లూరులోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అధికారులకు ఆదేశించారు.



4

## ఇందిరమ్మ చీరలు ఎక్కడమ్మా..?

## కార్మికులు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

సైకాలజిస్ట్ కె. పున్నం చందర్



3



6

## మహిళల భద్రతను తాకట్టు పెట్టిన అధికారులు

గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కలకలం

లైంగిక వేధింపుల కేసులో తొలగింపు

తిరిగి నియామకం !

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేషెంట్లకు పాలు, పండ్లు, బ్రేడ్ పంపిణి.



**రాయికల్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**

రాయికల్ పట్టణంలో నూతనంగా స్థాపించబడిన అమ్మ ఫౌండేషన్ (స్వచ్ఛంద సేవా సంస్థ )ఆధ్వర్యంలో గురువారం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్లకు పాలు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన మోసరపు విజయ్ గౌడ్ కూతురు సహస్ర జన్మదినం మరియు పట్టణానికి చెందిన సుధవేని మురళి గౌడ్ – లత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఈ పంపిణీ కార్యక్రమం చేస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగిలిపాక మహేష్, పొన్నం తిరుపతి, గట్టు రాజశేఖర్, మోసరపు విజయ్, సుదవేణి మురళి,మోసరపు రాజు, అల్లకొండ అశోక్, మోసరపు సంతోష్,ఆత్రం శేఖర్, తాటిపాముల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## రాయికల్ మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్‌లకు ఘన సన్మానం



**రాయికల్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**

స్థానిక ప్రభుత్వ కళాశాల రాయికల్ ప్రిన్సిపాల్ శ్రీ జిందం రాజేష్ మరియు కళాశాల అధ్యాపక సిబ్బంది వీరందరూ కలిసి రాయికల్ మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన కట్కం .రవీందర్ మరియు వైస్ చైర్మన్ తురగ. సౌజన్య- శ్రీధర్ రెడ్డి కళాశాల పక్షాన ఘనంగా సన్మానించడం జరిగింది. కళాశాల సిబ్బంది చౌదారపు శ్రీనివాస్ , రాజమౌళి ,దేవేందర్, రాజేంద్రప్రసాద్, గంగారెడ్డి,రహీం శ్రీనివాస్ , భీమయ్య పాల్గొన్నారు.

## మహిళ సమాఖ్య భవనానికి శంకుస్థాపన

**బీర్ పూర్, ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):**

బీర్ పూర్ మండలంలో మహిళా సాధికారత దిశగా మరో అడుగు పడింది. మండలంలోని చర్లపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటు అందిస్తోందని, ఈ నూతన భవనం మహిళా సంఘాల కార్యకలాపాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్సుజాత, ఎంపీడీవో భీమేష్, మాజీ కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, గ్రామ సర్పంచ్ మసీదు తిరుపతి, ఉప సర్పంచ్ పట్టం స్వర్ణలత రమేష్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, మండల మరియు గ్రామ స్థాయి నాయకులుహాజరయ్యారు. మహిళా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై గ్రామ మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

### హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివి,

**ఎండపల్లి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం రోజున మండలంలోని గుల్లకోట శివాజీ చౌక్ వద్ద శివాజీ కమిటీ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు మన దేశంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు.దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని తెలియజేశారు. సాయంత్రం చత్రపతి శివాజీ ఆశయాలు,అవగాహన కల్పించే విధంగా శివాజీ కమిటీ,నిర్వాహకులు యువత భారీగా తరలివచ్చి డీజే చప్పుళ్ల మధ్య ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్నారు, అలాగే చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా యువకులకు పాఠశాల విద్యార్థులకు పులిహోర (వితరణ) పంపిణీ చేసి ఉదారత చాటిన గణేష్ యూత్ (కోడిపుంజులపల్లె) వారికి ప్రజల నుండి అభినందన వెలువెత్తుతున్నాయి, కాగా మొట్టమొదటిసారిగా మహాత్మ జ్యోతిబాపూలే 1870లో ఫిబ్రవరి 19వ తేదీన పూణేలో శివాజీ జయంతి వేడుకను ప్రారంభించారు. ఆ తర్వాత బాలగంగాధర్ తిలక్ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను ఏకం చేయడానికి ఈ వేడుకను మరింత ప్రజలకు తెలిసేలా విస్తృతం చేసిన విషయం విధితమే. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ కమిటీ అధ్యక్షులు మడ్డి మహేష్ సభ్యులు గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,ఉప సర్పంచ్ అరిగెల జయవ్వ,రవి,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,యువత పాల్గొన్నారు.



## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

**కథలాపూర్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని పద్మపాణి సొసైటీ నిర్వాహకులు పేర్కొన్నారు. పద్మపాణి సొసైటీ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో గురువారం కథలాపూర్ మండల కేంద్రంలో తుర్కషివాడలో మెడికల్ క్యాంపు నిర్వహించి ఎయిడ్స్ వ్యాధిపై ఆగావాహన కల్పించారు. సుమారు 50 మంది రక్తనమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని, పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. వ్యాధి సోకిన వారి పట్ల వివక్ష చూపొద్దన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ న్యావనంది శేఖర్, ఉపసర్పంచి చెట్పల్లి ప్రసాద్, మండల వైద్యాధికారిని సింధూజ, సీఎచ్ఓ వేణుగోపాల్, లింగారావు, మల్లేష్, పద్మపాణి సొసైటీ సిబ్బంది సుదర్శన్, స్రవంతి, రాణీ, వార్డ్ సభ్యులు, ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## చత్రపతి భారత చరిత్రలో గొప్ప వీరుడు



**గొల్లపెల్లి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**

గొల్లపల్లి మండలం వెంగళాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కార్యక్రమం ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేడిపల్లి రామ్ రెడ్డి మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ భారత చరిత్రలో గొప్ప వీరుడు దూర దృష్టి కలిగిన నాయకుడు ఆయన 1630 లో మహారాష్ట్రలోని శివనేరి కోటలో చిన్నప్పటినుంచి ధైర్యం దేశభక్తి విలువలను నూరి పోసారని తెలిపారు యు-వకుడిగా ఉన్నప్పుడు శివాజీ అనేక కోటలను జయించి స్వరాజ్య ప్రాపనకు కృషి చేశారని తన తెలివితేటలు గేరిల్లా యుద్ధ తంత్రాలతో శత్రువులను ఎదుర్కొని 1674 రాయగడు లో రాజ్యాభిషేకం జరగడంతో చత్రపతిగా ప్రకటించబడ్డారని కొనియాడారు శివాజీ పరిపాలనలో ప్రజల రక్షణ స్త్రీ గౌరవం ధర్మాన్నిరాపేక్షకు ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొన్నారు ఆయన ధైర్యం నాయకత్వం ఈరోజు కూడా అందరికీ ప్రేరణగా నిలుసు తున్నాయని అన్నారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ మేడిపెల్లి రాంరెడ్డి రంగు వినోద్ గౌడ్ రంగు బుమన్న గౌడ్ జాన పెద్ద మల్లేష్ కొండ్రా మల్లారెడ్డి వనపర్తి శ్రీనివాస్ జాన చిన్న మల్లేష్ రేగుంట విజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల సహకారం

### విద్యార్థుల క్యాలెండర్ ఆవిష్కరించిన సందర్భంగా, మద్దుల గోపాల్ రెడ్డి,

**ఎండపల్లి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**

మండలంలోని సూరారం ప్రాథమిక పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, శ్రీదేవి వారి సొంత ఖర్చులతో పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులు అందించడం,అలాగే మండల స్థాయిలోనే పాఠశాలలో మొదటిసారిగా విద్యార్థులకు కరాటే శిక్షణను ప్రారంభించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి హాజరై వారి చేతుల మీదుగా



విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు, విద్యార్థుల క్యాలెండర్ ను ఆవిష్కరించి అలాగే కరాటే శిక్షణను ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పాఠశాల అభివృద్ధిలో నా వంతుగా పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పాఠశాలకు కావలసిన నీటి శుద్ధి యంత్రం, కంప్యూటర్స్, విద్యార్థులు ఆడుకోవడానికి జాయింట్ వీల్ జారుడు బల్ల ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడిపెల్లి కొమురమ్మ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ ఉరిమెట్ల మంగ, ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, శ్రీదేవి,గణేష్ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు,

# కార్మికులు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

## సైకాలజిస్ట్ కె. పున్నం చందర్ కార్మికులకు పిలుపు



**సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** ప్రముఖ సైకాలజిస్ట్ కె.పున్నంచందర్ గురువారం రాజీవ్‌నగర్ లోని చేనేత పారిశ్రామిక సహకార సంఘంలో గ్రూప్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పున్నంచందర్ మాట్లాడుతూ ప్రస్తుత వేగవంతమైన జీవన శైలిలో కార్మికులు తమ పనిలో నిమగ్నమై ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోందని ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నచందర్ తెలిపారు. శారీరక శ్రమ, మానసిక ఒత్తిడి, అనారోగ్యకరపు ఆహార అలవాట్లు, సరైన విశ్రాంతి లేకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు కార్మికుల్లో ఏర్పడుతున్నాయని అన్నారు. కార్మికులు తమ ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం అవసరమని పేర్కొన్నారు. శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా మానసిక ఆరోగ్యం కూడా సమానంగా ముఖ్యమని అన్నారు. నిరంతర ఒత్తిడి, ఆర్థిక భారం, కుటుంబ బాధ్యతలు వంటివి మానసిక సమస్యలకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు. అలసట, నిద్రలేమి, చిరాకు, నిరుత్సాహం వంటి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే నిపుణులను సంప్రదించాలి. కార్మికులు పాటించాల్సిన ముఖ్య సూచనలు చేశారు. సమతుల్య ఆహారం తీసుకోవడం రోజు కనీసం 7--8 గంటల నిద్ర, మద్యపానం, పొగ త్రాగడం వంటి అలవాట్లకు దూరంగా ఉండడం నిరంతర వైద్య పరీక్షలు చేయించుకోవడం, యోగా, ధ్యానం వంటి పద్ధతులతో మానసిక ప్రశాంతత పెంపొందించుకోవాలని అన్నారు. పని సమయంలో భద్రతా నియమాలు పాటించడం యజమానులు కూడా తమ సంస్థల్లో ఆరోగ్య శిబిరాలు, కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించి కార్మికుల శారీరక--మానసిక ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని అన్నారు. ఆరోగ్యవంతమైన కార్మికులు ఉంటేనే కుటుంబం, సంస్థ, సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని తెలుపుతూ "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదాన్ని గుర్తుంచుకుని ప్రతి కార్మికుడు తన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వేముల మార్కండేయ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న థ్రిఫ్ట్ పథకం, నేతన్న బీమా, ప్రధానమంత్రి జీవిత సురక్ష బీమా, ప్రధానమంత్రి జీవన జ్యోతి లాంటి పథకాల్లో చేరి వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వేముల మార్కండేయ, హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అలువల ఈశ్వర్, అడ్వకేట్ దాసరి తిరుమల, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు మేషం రాజయ్య, రవీందర్ కార్మికులు పాల్గొన్నారు.

# యువతకు శివాజీ చూపిన దేశభక్తి వీరత్వం ఆదర్శం

## శివాజీ విగ్రహానికి భూమి పూజ సందర్భంగా సర్పంచ్ జిరెడ్డి మహేందర్ రెడ్డి



**ఎండపల్లి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మండలంలోని కొత్తపేట ప్రయాణ ప్రాంగణం సమీపంలో వద్ద రోడ్డుకు ప్రక్కన ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు కోసం గ్రామ సర్పంచ్ జిరెడ్డి మహేందర్ రెడ్డి పాలకమండలి విగ్రహ కమిటీ సభ్యులు, యువకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి భూమి పూజ చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జీ రెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విగ్రహ ఏర్పాటుకు తన వంతు సహాయంగా పిల్లర్, స్లాబ్ నిర్మాణం వరకు అవసరమైన నిర్మాణ సామాగ్రిని అందజేస్తానని హామీ ఇచ్చారు . స్వచ్ఛందంగా ముందుకు వచ్చే దాతలతో అలాగే పార్టీలకతీతంగా అందరిని కలుపుకొని విగ్రహావిష్కరణ చేయాలని విగ్రహ నిర్మాణ కమిటీకి తెలియజేశారు. అనంతరం సర్పంచ్ మహేందర్ రెడ్డి మజ్జిగ పెరుగు ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోగ్రామపంచాయతీ పాలకవర్గం విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు గ్రామంలోని తాజా మాజీ ప్రజాప్రతినిధులు వివిధ కుల సంఘాల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉజ్వల పథకం కింద ఉచిత వంటగ్యాస్ సిలిండర్ల పంపిణీ



**ముస్తాబాద్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** ముస్తాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన (ప్రధాన మంత్రి ఉజ్వల పథకం) కింద కొండాపూర్, రామిరెడ్డి పల్లె గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మొదటి విడతలో భాగంగా 19 ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు మంజూరు చేయబడినవి.ఈ పంపిణీ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ముస్తాబాద్ మండల అధ్యక్షులు చిగురు వెంకన్న ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముస్తాబాద్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సౌల క్రాంతి మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులందరికీ విడతల వారీగా వంటగ్యాస్ సిలిండర్ల పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ గడ్డపై కాషాయ పతాకం ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. చిగురు వెంకన్న ముదిరాజ్ మాట్లాడుతూ, గ్రామంలో ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంద్యాల మహిపాల్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ పరశురాములు, బూత్ అధ్యక్షులు గంధం అజయ్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, పెద్దూరు శ్రవణ్ గౌడ్, ఐలేని అంజిరెడ్డి, సుతార్ దేవయ్య, సర్దార్ సాయి గుడి, కందుల మహేందర్, జైపాల్ రెడ్డి, చందు, భరత్, చిగురు నరేష్, సీనియర్ నాయకులు ఈడుగురాళ్ల సురేష్ గౌడ్, శ్రీనివాసరావు, జిల్లా నాయకులు బాద నరేష్ పాల్గొన్నారు. అలాగే వెంకట అనసూయ, సర్గాని మాలతి, శనిగారం అనూష, దండిగల మౌనిక, మూడోపెల్లి భవాని, పెద్దూరి అవంతిక, గంతం ప్రణాళిక, ధర్మ వెన్నెల, సిహెచ్ అనిత, చిప్పల మానస, పల్లెపు పూరిత, నైలం లావణ్య, సప్న, శివరాత్రి, పల్లపు అవంతిక, కాసియా, అయ్యప్ప గీత, చిగురు సుమలత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టీఎంసీ కుటుంబానికి పరిహారం చెక్కును అందించిన ఇంచార్జి కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి మరణించగా, బాధిత కుటుంబానికి స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి మంజూరైన పరిహారం చెక్కును ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం అందజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి సిరిసిల్ల మున్సిపల్ లో పని చేశారు. అక్టోబర్ 2024లో మరణించారు. దీంతో స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి రూ.1,50,000 విలువైన పరిహారం చెక్కు మంజూరు కాగా, రాజమణి కుటుంబ సభ్యులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.కార్యక్రమంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఏపీఎం మీర్జా ఫసహత్ అలీ బేగ్, స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ భూ కైలాస్ ఉన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలకు గాయత్రి విద్యానికేతన్ విద్యార్థి ఎంపిక



**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** సుల్తానాబాద్‌లో ఈ నెల 16న నిర్వహించిన సీఎం కప్--2025 జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థి బి. శ్రీహర్ష ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 20 నుంచి 24 వరకు నారాయణపేటలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పెద్దపల్లి జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థిని అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో రాణిస్తూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థి ఎంపికపై పాఠశాల కరస్పాండెంట్ రజనీదేవి, ప్రిన్సిపాల్ విజయ్‌తో పాటు వ్యాయామ ఉపాధ్యాయురాలు మంజుల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి రాష్ట్రస్థాయిలో విజయం సాధించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** నూతనంగా ఎన్నికైన పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్యను పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిట్ల రాజేందర్ రెడ్డి, దండ నరసింహారెడ్డి, మాదిరెడ్డి నరసింహారెడ్డి, శ్రీమాన్ తథా నరేంద్ర చారి చైర్మన్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారంతో ముందుకు సాగాలని, ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని వారు ఆకాంక్షించారు. పట్టణ సమగ్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. చైర్మన్ నూగిళ్ల మల్లయ్య వారికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవలందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## గూడెం గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**ముస్తాబాద్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శివాజీ యువత ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, గూడెం గ్రామ ప్రజలు, గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు శివాజీ మహారాజ్ జీవిత చరిత్రను స్మరించుకుని, ఆయన ధైర్యసాహసాలు, దేశభక్తి, పరిపాలనా ప్రతిభ గురించి ప్రస్తావించారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దుంపలపల్లి అజయ్, బెదిర ప్రశాంత్, పెంటం నరేష్, మంగని అనిల్, బెదుర రాజు, జిల్లాల మల్లేష్, మాజీ సర్పంచ్ సరిత, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సీఎం కప్ బేస్‌బాల్ పోటీలకు పెద్దపల్లి జట్టు సిద్ధం



**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్-2025 క్రీడా పోటీల్లో భాగంగా రాష్ట్రస్థాయి బేస్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు పెద్దపల్లి జిల్లా జట్టు సిద్ధమైంది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ పోటీలు ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా బేస్‌బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి భాషబోయిన వాసు తెలిపారు."లోకల్ టు గ్లోబల్" నినాదంతో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో జిల్లా క్రీడాకారులు క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటేందుకు సన్నద్ధమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. సీఎం కప్ రెండో ఎడిషన్‌లో పెద్దపల్లి జట్టు మెరుగైన ప్రతిభ కనబరిచి జిల్లాకు గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేస్తోందన్నారు. పోటీల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పెద్దపల్లి జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జట్టు సభ్యులు సంకల్పంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులకు సీఎం కప్ వంటి పోటీలు రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎదగడానికి మంచి వేదికగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు.





# వేములవాడ అభివృద్ధి చూసి ఓర్వలేకే చల్మెడ విమర్శలు



**వేములవాడ, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
ఆది.శ్రీనివాస్, హయాంలోనే నియోజకవర్గప్రగతి.ఆది.శ్రీనివాస్ చేపడుతున్నఅభివృద్ధిని చూసే కాంగ్రెస్, లోకినరాలశేఖర్. వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీఇంచార్జ్,చల్మెడ. లక్ష్మీనరసింహారావుచేసినవ్యాఖ్యలనువేములవాడ, మున్సిపల్చైర్మన్,పుల్కం.రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్గౌడ్,వ్యవసాయ మార్కెట్కమిటీవైస్చైర్మన్,కనికరపు రాకేష్ తీవ్రంగా ఖండించారు. గురువారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు కిందిస్థాయి నాయకులు రాసిచ్చిన కాగితాలను చదువుతు చల్మెడ మాట్లాడిన తీరు హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ పరిస్థితులపై అవగాహన లేకుండా ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదవడం చూసి జనాలు నవ్వుకుంటున్నారని విమర్శించారు. అమాస పౌర్ణమికి చుట్టపుచూపుగా వచ్చే చల్మెడకు వేములవాడలో జరిగే అభివృద్ధి గురించిఆయనకు ఏం తెలుస్తుందని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేములవాడ లో ఏ విధంగా ఉండేది, ప్రస్తుతం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గెలిచిన తర్వాత పట్టణం ఎంతలా అభివృద్ధి చెందుతుందో ప్రజలు గమనిస్తున్నారని వారు ఎద్దేవా చేశారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి లో దూసుకుపోతుంటే, చెల్మెడా ఓర్వలేకనే ఇటువంటి అవాకులు చవాకులు పేలుతున్నారని ఆరోపించారు. తమ నాయకుడిని విమర్శిస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరాల శేఖర్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి పార్టీలోకి వచ్చానని వివరించారు. అనవసరపు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. అసలు చల్మెడ మనస్సాక్షి కి చెప్పుకోవాలని, ఆయన బిఆర్ఎస్ పార్టీలో ఉంటారన్న నమ్మకం ఆయనలో ఉందా అని వారు సూటిగా ప్రశ్నించారు. రాజకీయం కోసం విమర్శలు చేయడం మానుకుని వాస్తవాలను గ్రహించాలని సూచించారు. ఈ సమావేశంలో వేములవాడ నూతన మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**గంభీరావుపేట, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
గంభీరావుపేట మండలశీ లోని నర్మల, దమ్మనపేట మోడల్ స్కూల్‌లో గురువారం ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ మానసిక వ్యాధి నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఎక్సైజ్ ఎస్ఐ సంతోష్ కుమార్ ల ఆధ్వర్యంలో బాల బాలికలకు ఆరోగ్యం పరిశుభ్రత మరియు ప్రాథమిక చికిత్స కొరకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు మరియు ఎక్సైజ్ ఎస్సై ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు డ్రగ్స్ గంజాయి తీసుకొని విద్యార్థులు బానిసలు కాకూడదని అలాంటివారికి దూరంగా ఉండాలని విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ రమేష్ మరియు వైద్య సిబ్బంది మరియు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ సృజన, ఏ శ్రీలత తో పాటు విద్యార్థిన విద్యార్థులు పాల్గొన్నారు.




## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి




**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని హిందూ వాహిని నగరశాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జెండా చౌరస్తా వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హిందూ వాహిని నగర అధ్యక్షుడు పూసాల శ్యాంసుందర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఉయ్యాంకర్ సాయికుమార్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ కేవలం రాజు మాత్రమే కాకుండా ధర్మం, స్వాభిమానం, స్వరాజ్యానికి ప్రతీకగా నిలిచిన మహానేత అని పేర్కొన్నారు. అణచివేతల మధ్య ఎదిగి ప్రజల కోసం పోరాడిన యోధుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. దేశం, ధర్మం, సంస్కృతి పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని, మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ రక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెంజర్ల రాకేష్, బీజేపీ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్, ఎర్రోళ్ల శ్రీకాంత్, బొడ్డుపల్లి అంజి, ఏబీవీపీ నాయకులు మారం సందీప్, అజయ్, మోహన్‌తో పాటు హిందూ వాహిని నాయకులు వెంకట సాయి, వెంకటేష్, రాజేష్, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరలు ఎక్కడమ్మా..?

## ముస్తాబాద్ మండల్ లో పూర్తికాని పంపిణీపై ఆవేదన





**ముస్తాబాద్, ఫిబ్రవరి 18 ( ప్రజా జ్యోతి ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి కాకపోవడంతో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది మంది మహిళలకు ఇప్పటికీ చీరలు అందలేదని బీఆర్ఎస్ నాయకురాలు కుర్ర సావిత్రి విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మొదట పల్లెల్లో చీరలు పంపిణీ చేస్తామని ప్రకటించినా, అనేక గ్రామాల్లో మహిళలకు అవి అందలేదని ఆమె పేర్కొన్నారు. గతంలో కె. చంద్రశేఖర రావు నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ చీరలను 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేసిందని గుర్తు చేశారు.

అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కార్యక్రమాన్ని నిలిపివేసిందని విమర్శించారు. ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో ఈసారి బతుకమ్మ చీరల స్థానంలో ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట కొత్తగా కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా పంపిణీకి శ్రీకారం చుట్టారని చెప్పారు. మహిళల ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో కార్యక్రమం మధ్యలోనే నిలిచిపోయిందని అధికారులు చెబుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా మిగిలిన మహిళలకు చీరలు అందించాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి పంపిణీ పూర్తి చేయాలని ముస్తాబాద్ మండల మహిళలు కోరుతున్నారు.

# విజ్ఞాన విహార యాత్రలో గురుకుల విద్యార్థులు

**ధర్మారం, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** మల్లాపూర్ గురుకుల విద్యాలయం విద్యార్థినులు, ఉపాధ్యాయులు విజ్ఞాన విహార యాత్రకు వెళ్ళారు. విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని చారిత్రక అవగాహనను పెంపొందించేందుకు విజ్ఞాన విహార యాత్రలు ఎంతో దోహద పడతాయి. మన అడవులు, సైన్స్ మ్యూజియం, ప్లానిటోరియంలో చారిత్రక ప్రదేశాలను సందర్శించడం ద్వారా విద్యార్థులు ప్రత్యక్ష అనుభూతిని పొందుతారు. ఈ విద్యా యాత్రలకు ప్రాధాన్యత నిస్తూ వేలాది మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను విజ్ఞాన యాత్రలకు పంపుతున్నారు. తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించడం ద్వారా విద్యార్థులు విష యాన్ని బాగా అర్థం చేసుకోగలుగుతారు. చారిత్రక సాంకేతిక ప్రదేశాలు చూడటంతో వారికి ఎంతో అవగాహన కలుగుతుంది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పీఎం శ్రీ స్కీం కింద మండలం లోని మల్లాపూర్ గురుకుల పాఠశాల కళాశాల పీఎం శ్రీ లో రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా ఎంపిక కావడం జరిగిందని ఆ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ అరుణ తెలిపారు. 5 నుండి 9 తరగతి చెందిన విద్యార్థులు విజ్ఞాన సాంకేతి క విహారయాత్ర లో భాగంగా వారికి అవగాహన కల్పించేందుకు రెండవ విడతలో సైన్స్ ఎక్స్పోజర్ ట్రిప్పు బాసర తీసుకువెళ్లినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఉత్తమ పీఎం శ్రీ పాఠశాలగా మా పాఠశాల కళాశాల రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం వల్లనే ఈ విజ్ఞాన సాంకేతిక విహారయాత్రలకు తమ విద్యార్థులకు తీసుకెళ్లే అవకాశం కలిగిందని గురువారం పాఠశాల నుండి విద్యార్థులు ప్రైవేటు సార్వీసులలో ఉపాధ్యాయులు విద్యార్థులను తీసుకెళ్లి నట్లు ఆమె తెలిపారు. ఈ యాత్రలో వీరికి ఏఎంసీ డైరెక్టర్ గంధం మైపాల్, పేరెంట్స్ కమిటీ మాజీ కార్యదర్శి కాంపల్లి తిరుపతి, మెట్పల్లి నరసయ్య లు తగు జాగ్రత్తలు సూచనలు చేశారు. సీనియర్ వైస్ ప్రిన్సిపల్ అనూష, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి. ఉపాధ్యాయులు రుసేంద్రమని, శ్రీవాణి, విజయలక్ష్మి, శోభారాణి, సుజాత,మంజుల, అనిత రజిత, ప్రతిభ, సందీప, రజిత, రత్న, ప్రసన్న పాల్గొన్నారు.






# నారాయణపూర్‌లో శివాజీ జయంతి ఘనంగా

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపిటిసి సభ్యులు మండల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో సాగింది. గ్రామ యువత, పెద్దలు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివాజీకి ఘన నివాళులు అర్పించారు. ముందుగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రమేష్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా దూరదృష్టి, స్వాభిమాన పోరాటం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. అన్యాయానికి ఎదురొడ్డి స్వరాజ్య స్థాపనకు చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. సమాజంలో న్యాయం, ధర్మం, ఐక్యతను కాపాడేందుకు యువత శివాజీ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. మహనీయుల జయంతులు వారి ఆలోచనలు, విలువలను గుర్తు చేసుకునే సందర్భాలని, వాటిని ఆచరణలో పెట్టడం ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో యువత చురుకుగా పాల్గొని ఐక్యతతో ముందుకు సాగితే అన్ని రంగాల్లో పురోగతి సాధ్యమవుతుందని సూచించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.



# యువతకు శివాజీ స్ఫూర్తిదాయకం



సమతా గ్రంథాలయంలో ఘనంగా ఛత్రపతి జయంతి నివాళులర్పించిన నిర్వాహకురాలు దుర్గం ప్రమీల

**ఎన్టీపీసీ, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** మహాయోధుడు, ప్రజాహిత పాలకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు గురువారం స్థానిక సమతా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల పాఠకులతో కలిసి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రమీల మాట్లాడుతూ.. భారత చరిత్రలో ధైర్యసాహసాలకు శివాజీ మహారాజ్ ఒక నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. కులమతాలకు అతీతంగా, సామాజిక సమానత్వం, మహిళల రక్షణే ధ్యేయంగా సాగిన ఆయన పాలన నేటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ ఘనతను మరుగున పడకుండా, తొలిసారిగా ఆయన జయంతి వేడుకలను సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే ప్రారంభించారని ఆమె గుర్తు చేశారు. రాయ్‌గఢ్‌లో శివాజీ సమాధిని గుర్తించి, ప్రజల్లో చారిత్రక చైతన్యాన్ని నింపిన ఘనత పూలేదేనని వివరించారు. నేటి యువత శివాజీ దేశభక్తిని, నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకుని సమాజాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, విద్యార్థినిలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

**చొప్పదండి, ఫిబ్రవరి 19 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం రాగం పేట జెడ్‌పిహెచ్ఎస్ విద్యార్థిని సిర వేణి శివప్రియ(8వ తరగతి) సీఎం కప్ రాష్ట్రస్థాయి 2వ ఎడిషన్ ఖో-ఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాలసాని రాజ్ కుమార్ తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ టోర్నమెంట్ నల్గొండ లో ఈనెల 20 నుండి 22వ తేదీ వరకు జరుగుతా యని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి సీఎం కప్ ఖో-ఖో ఛాంపియన్ షిప్ లో బాలికల జట్టులో సిరవేణి శివ ప్రియ పాల్గొంటుందని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన శివప్రియను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దినకర్, గ్రామ సర్పంచ్ మామిడి రాజేశం, మండల విద్యాధికారి పి.మోహన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జి.అజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.



# దోమల నివారణకు రామయ్యపల్లిలో ఫాగింగ్ కార్యక్రమం



**ధర్మారం, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** మండలంలోని రామయ్యపల్లిలో దోమల నివారణ కోసం గ్రామ సర్పంచ్ మూల మంగ మల్లేశం ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పెరుగుతున్న దోమల సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చర్యగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామం లోని ప్రధాన వీధులు, కాలనీలలో ఫాగింగ్ యంత్రంతో మందు పిచికారీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కూడా కార్యక్రమంలో పాల్గొని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించాలంటే ప్రతి ఇంటి వద్ద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉప సర్పంచ్ బూతుగడ్డ గట్టమ్మ, మూల బాలయ్య,సుజాత రవి, శ్రీకాంత్,మార్గ గాయత్రి సత్తయ్య, అమరుగాని లక్ష్మి ఐలయ్య,కొమ్మ మధుకర్, ఉయ్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి వార్తకు స్పందన

# బొంత గోపాలరావు లైన్స్ క్లబ్ సామాజిక ప్రజాసేవకుడు అవార్డు



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బొంత గోపాల్ రావు పై ప్రజా జ్యోతి ప్రత్యేక కథనాన్ని పాఠకులకు అవార్డులు రాకున్నా ప్రజాసేవే మిన్న అనే పేరు శీర్షికతో వార్తలు ప్రచురించింది చదివిన లైన్స్ క్లబ్ అధ్యక్షులు కొలనురు శంకర్ గురువారం రోజు తన నివాసంలో ప్రజా సేవకుడు అని శాలువాతో సన్మానించి అవార్డును బహూకరించారు. ప్రజాసేవ అంకితమై నా గోపాలరావుకు అవార్డు ఇచ్చినట్లుగా ప్రకటించారు. ఆయన సేవలు గ్రామానికి మండలానికి అందించారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఎల్లారెడ్డిపేట అధ్యక్షులు కొలనూరు శంకర్ ఫాస్ట్ ప్రెసిడెంట్ సద్ది లక్ష్మారెడ్డి

# మహిళల భద్రతను తాకట్టు పెట్టిన అధికారులు

## గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కలకలం
## లైంగిక వేధింపుల కేసులో తొలగింపు తిరిగి నియామకం !

రామగుండం, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి): రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో లైంగిక వేధింపుల కేసులో విధుల నుంచి తొలగించబడిన సూపర్వైజర్ తాజుద్దీన్‌ను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవడం సంచలనంగా మారింది. మహిళా ఉద్యోగుల భద్రతను పక్కనపెట్టి, తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి మళ్లీ విధులు అప్పగించడంపై అధికారుల పాత్రపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతేడాది ఆగస్టులో లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో సూపరింటెండెంట్ దయాల్ సింగ్ ఆదేశాల మేరకు తాజుద్దీన్‌ను విధుల నుంచి తొలగించారు. అయితే తాజాగా కలెక్టర్ సిఫారసుతో ఆయనను మళ్లీ అత్యవసర విభాగంలో విధులకు హాజరుకావాలని అనుమతించడంపై ఆసుపత్రి సిబ్బంది, ముఖ్యంగా మహిళా కాంట్రాక్టు ఉద్యోగులు, నర్సింగ్ సిబ్బంది తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



### వేధింపుల వల్ల ఆత్మహత్యాయత్నం అయినా అధికారులకు కదలికలేదా?

2025 ఆగస్టు 6న ఆసుపత్రిలో పని చేస్తున్న మహిళా కాంట్రాక్టు కార్మికురాలిని తాజుద్దీన్ లైంగికంగా వేధించాడన్న ఆరోపణలు తీవ్రతరం అయ్యాయి. వేధింపులను తట్టుకోలేక ఆ మహిళ ఆసుపత్రి భవనం పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటనపై గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదై, పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదే కాకుండా విధుల్లో ఉన్న నర్సింగ్ సిబ్బందిని అనుమతి లేకుండా ఫొటోలు తీయడం, పదేపదే లైంగిక వేధింపులకు పాల్పడడం వంటి ఆరోపణలపై నర్సింగ్ సిబ్బంది మూకుమ్మడిగా సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేశారు. పలు ఫిర్యాదులు రావడంతోనే అప్పట్లో తాజుద్దీన్‌ను విధుల నుంచి తొలగించారు.

### మహిళల భద్రతకంటే సిఫార్సులే ముఖ్యమా?

సోమవారం అత్యవసర విభాగంలో విధులు అప్పగించారని చెబుతూ తాజుద్దీన్ ఆసుపత్రికి వచ్చి హంగామా చేయడం పరిస్థితిని మరింత ఉద్రిక్తతకు దారి తీసింది. లైంగిక ఆరోపణలు ఉన్న వ్యక్తిని తిరిగి విధుల్లోకి తీసుకోవడం ద్వారా మహిళా ఉద్యోగుల భద్రతను ప్రమాదంలోకి నెట్టినట్లేనని సిబ్బంది ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఆర్‌ఎంఓ కృపాభాయిని స్పందిస్తూ, కలెక్టర్ సిఫారసు మేరకే తాజుద్దీన్‌ను తిరిగి విధుల్లోకి తీసుకున్నామని తెలిపారు. అయితే ఈ వివరణ సిబ్బందిని సంతృప్తిపరచలేకపోయింది.



### తొలగించిన ఎనిమిది మంది మహిళా కార్మికుల పరిస్థితి ఏమిటి?

తాజుద్దీన్ సూపర్వైజర్‌గా ఉన్న సమయంలో చిన్నచిన్న కారణాలతో తనకు ఎదురు చెప్పిన ఎనిమిది మంది కాంట్రాక్టు కార్మికులను కాంట్రాక్టర్ ద్వారా విధుల నుంచి తొలగింపజేశాడని కార్మికులు ఆరోపిస్తున్నారు. వారిలో లైంగిక వేధింపులకు గురైన మహిళ కూడా ఉండటం గమనార్హం. అయితే వారిపై ఇప్పటివరకు ఎలాంటి పునరాలోచన లేకుండా, తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న తాజుద్దీన్‌ను తిరిగి నియమించడం ఏ విధమైన న్యాయమని కార్మికులు ప్రశ్నిస్తున్నారు.

### లైంగిక వేధింపుల నిరోధక చట్టాల ఉల్లంఘనా? అధికారుల నిర్ణయంపై అనుమానాలు

పని స్థలాల్లో లైంగిక వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని పక్కనపెట్టి తాజుద్దీన్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవడం అధికారుల వైఖరిపై అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ నిర్ణయంపై తక్షణమే పునరాలోచన చేయకపోతే ఆందోళనలు, నిరసనలు చేపడతామని మహిళా కాంట్రాక్టు ఉద్యోగులు, నర్సింగ్ సిబ్బంది స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

### బాధితులకు న్యాయం ఎక్కడ? మహిళా ఉద్యోగుల భద్రత ఎవరి బాధ్యత?

లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని రక్షించేలా కాకుండా, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి వాతావరణం సురక్షితంగా ఉండేలా అధికారులు బాధ్యత వహించాలని సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు.

---

## 7వ వార్డు కౌన్సిలర్ కు సన్మానం



చొప్పదండి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి): చొప్పదండి మున్సిపల్ ఏడో వార్డు కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డిని బి ఆర్ఎస్ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. నాయకులు బిసవేణి రాజశేఖర్ గౌడ్, జాడి చంద్రయ్య, దీకొండ రమేష్, నరేష్ రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా

### రూ. 3.25 లక్షల బీమా చెక్కు పంపిణీ



వీణవంక, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి): వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామానికి చెందిన బుడిగే లింగమ్మ కుటుంబానికి ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ అండగా నిలిచింది. మూడు సంవత్సరాల క్రితం లింగమ్మ 'స్మార్ట్ బచత్ ప్లాన్' కింద ఏటా రూ.15,000 చెల్లించేలా బీమా పాలసీ తీసుకున్నారు. అయితే ఇటీవల ఆమె పాము కాటుకు గురై అకాల మరణం చెందారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు సంస్థ ముందుకు వచ్చి, మృతురాలి భర్త బుడిగే కొమురయ్యకు రూ.3.25 లక్షల బీమా చెక్కును అందజేసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టెరిటరీ మేనేజర్ భీమని రమేష్ బాబు తన చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపద సమయంలో బీమా పాలసీలు కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తాయని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ అనిల్, ఎస్‌బీఐ లైఫ్ మిత్ర కర్ర రమణారెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ జయంతి వేడుకలు

గంభీరావుపేట, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి): గంభీరావుపేట మండలంలోని ముస్తఫా నగర్ గ్రామంలో గురువారం ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని హనుమాన్ టెంపుల్ నుండి మొదలై పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు. బాణా సంచాకాల్చి డప్పు చప్పులు కోలాటాలతో శోభయాత్ర అంగరంగ వైభవంగా హిందూ సేవా సమితి సభ్యులు నిర్వహించారు. సర్పంచ్ బంద సుకన్య దేవయ్య, ఉప సర్పంచ్ శివాజీ దేవేందర్, వీరబోయిన రమేష్, గ్రామస్తులు ప్రశాంత్ రావు, ప్రసాద్ రావు, గౌరీ గారి నాగరాజ్ గౌడ్, కొక్కురాజం, కొక్కు దేవేందర్, కూడెల్లి ప్రవీణ్ , తిరుపతి, తోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఛత్రపతి వీరత్వం నేటి యువతకు ఆదర్శం



కథలాపూర్, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి): ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి పురస్కరించుకొని గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. వివిధ గ్రామాల్లో యువకులు, ప్రజాప్రతినిధులు ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలంలో భజరంగ్దళ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కలికోట నుండి అంబారిపేట, పోతారం, తాండ్రియాల, గంభీర్పూర్, దుంపేట, కథలాపూర్ మీదుగా సిరికొండ వరకు ప్రధాన రహదారిపై బైక్ ర్యాలీ సాగింది. ర్యాలీలో పాల్గొన్న యువత దేశభక్తి నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. మరాఠా చక్రవర్తి శివాజీ చూపిన వీరత్వం, దేశభక్తి నేటి యువతకు ఆదర్శమని శివాజీ మహారాజ్ ఆశయాలు, ధైర్యం, దేశభక్తిని నాయకులు వివరించారు. సమాజంలో ఐక్యత, క్రమశిక్షణ, దేశసేవ భావన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠశాల దుస్తుల పంపిణీ

### ప్రజాస్వామ్య యువజన సమాఖ్య సేవా

ముస్తాబాద్, ఫిబ్రవరి 19 ( ప్రజాజ్యోతి ): ముస్తాబాద్ మండలం చికోడ్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రజాస్వామ్య యువజన సమాఖ్య ఆధ్వర్యంలో పాఠశాల దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు అవసరమైన పాఠశాల దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గాతుల మహేష్ మాట్లాడుతూ, స్వర్గీయ గూడ జీవన్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు గూడ దిలీప్ రెడ్డిని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి విద్యార్థులకు అవసరమైన దుస్తుల కోసం సహకరించారని తెలిపారు. వారికి జిల్లా కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఇతర విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రతిభ కనబర్చాలని ఆయన ఆకాంక్షించారు. ప్రైవేటు విద్యాసంస్థలు విస్తరిస్తుండటంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలల పట్ల నిజమైన శ్రద్ధ చూపించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని బలోపేతం చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో చొరవ చూపాలని అన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం చేసి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్య, ఉపాధి అందరికీ అందాలని ప్రజాస్వామ్య యువజన సమాఖ్య నిత్యం పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు.



# ధర్మారంలో చత్రపతి శివాజీ జయంతి



**ధర్మారం, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** ధర్మారం మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు కొలిపాక మణికంఠ, మేడ వేణి శరత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాన్ని ధర్మారం మండలం కేంద్రంలో ఘనంగా జరిపారు. ఇందు సమాజాన్ని ఏకం చేయడానికి అహర్నిశలు కష్టపడ్డ చత్రపతి శివాజీ, మొగల్ సామ్రాజ్యాన్ని కూల్చి వేసి నా హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించిన శివాజీకి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ కొమ్ము రాంబాబు,సీనియర్ నాయకులు మేడ వేణి శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు సంధినేని లక్ష్మణ్, కొమ్ము సాయి రాజ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగు, గోనే సాయి కృష్ణ, మండల ఉపాధ్యక్షులు కర్రె లక్ష్మణ్, సామంతుల కిరణ్, వర్తక వ్యాపారులు ఎలగందుల అశోక్, విహెచ్పి, ఆర్ఎస్ఎస్ ఇప్పలపల్లి సురేందర్, ప్రఖండ బాధ్యులు, విట్ట రవి, సహాయ కార్యదర్శి వడ్లాల రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు రేగుల శ్రీనివాస్, మేడారం చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు, నేరెళ్ల రమేష్, బిజెపి నాయకులు వన్నెల బాల్ రెడ్డి, కుంట రాజిరెడ్డి, ధర్మాజీ నరేష్, రాము, శ్రీనివాస్,మేడ వేణి మహేష్,దాసరి సందీప్, శాఖ పురం అజయ్, రాకేష్ పాల్గొన్నారు

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సన్మానం

## శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం రాయికల్ కార్యవర్గం



**రాయికల్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** నూతనంగా ఎన్నికైనటువంటి రాయికల్ పట్టణ మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, మూడో వార్డు కౌన్సిలర్ రాకేష్ లను శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం రాయికల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ మాట్లాడుతూ రాయికల్ పట్టణ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రాయికల్ పట్టణ అభివృద్ధికి అందరి సూచనలు సలహాలు మేరకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి జిల్లాల పెద్ద మల్లారెడ్డి ,కోశాధికారి కడపటి రాజేందర్రెడ్డి ,కార్యవర్గ సభ్యులు జిల్లాల రాజారెడ్డి, దమ్మ గంగారెడ్డి సంఘమిత్ర యూత్ అధ్యక్షుడు జిల్లాల సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లాల సూర్యం రెడ్డి, కోశాధికారి పాలడుగు అనిల్ రెడ్డి , మాజీ సర్పంచ్ ఎద్దండి భూమరెడ్డి, కేడీసీసీ మాజీ మెంబర్ పడిగల రవీందర్ రెడ్డి ఎద్దండి లింగారెడ్డి బోడగం మోహన్ రెడ్డి , సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ జయంతి



**కోనరావుపేట , ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** కోనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను దేశభక్తితో ముందుకు వెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బైరగొని సురేష్ గౌడ్ , ఉపాధ్యక్షులు చింతల పరశురాములు ,జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రం, లంబ వేణు పాల్గొన్నారు.

# వాడవాడల శివాజీ జయంతి ఉత్సవాలు



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ ,రాచర్ల గొల్లపల్లి బొప్పాపూర్ గ్రామాలలో శివాజీ జయంతిని వాడవాడలా కాషాయ రంగుతో నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ హిందూ మతాన్ని ప్రచారాన్ని వారు కొనియాడారు. రాజన్నపేట గ్రామంలో శివాజీ విగ్రహాన్ని గ్రామస్తులు ఆవిష్కరించారు. ఎల్లారెడ్డిపేట, వెంకటాపూర్ మండల గ్రామాల్లో శివాజీ జయంతి నిర్వహించి ఫలాభిషేకం నిర్వహించారు.

# చత్రపతి శివాజీ జయంతి

**చొప్పదండి, ఫిబ్రవరి 19 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం కొలిమికుంటలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పాలాబి షేకం చేసి చత్రపతి శివాజీకి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాచర్ల శశి కుమార్, మల్యాల మధు, బత్తిని శ్రీను , నెల్లి అనిల్, మల్యాల నగేష్ , మల్యాల లక్ష్మణ్, మల్యాల రమేష్ , చుక్కల పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని

# యువత హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి

## బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ముత్తారం, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు అన్నారు. చత్రపతి శివాజీ 396 జయంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో భజరంగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 33 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. పెద్దలు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ సభ్యులు కోటగిరి అంజి ప్రసాద్,అనంతుల రజనీకాంత్,ఉప్పుల అనిల్ తేజ,యవత శ్రీకాంత్, దేవేందర్, శ్రీధర్, హరీష్ రావు,అలువోజు రాకేష్,కృష్ణ, ఉమాశంకర్, వినయ్, సాయికిరణ్, శ్యామ్, నాగరాజు, పవన్,వార్డు మెంబర్లు రామ స్వామి,కుక్కల చందు,మేదర్ శేఖర్ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

**శంకరపట్నం, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ ఘనంగా నిర్వహించారు కేశపట్నం బస్టాండ్ వరకు జరిగిన బైక్ ర్యాలీలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఆయన జీవితం యువతకు అధర్మమని కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగు అనిల్, మాడ వెంకట్ రెడ్డి నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

## భూమి పూజ చేసిన సర్పంచ్ మోడీ రవీందర్



**రామడుగు, ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి) :** చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని రామడుగు మండలం తిరుమలపూర్ గ్రామంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహం కోసం స్థానిక సర్పంచ్ మోడీ రవీందర్ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.

# పాలకవర్గం పదవి బాధ్యతలు స్వీకరణ



**చొప్పదండి , ఫిబ్రవరి 19 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి మున్సిపల్ పాలకవర్గం గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ టీ. మనోహర్ ఆధ్వర్యంలో చైర్ పర్సన్ గా ఒకటో వార్డు సభ్యురాలు సరిత వడ్లూరి, వైస్ చైర్ పర్సన్ గా 14వ వార్డు సభ్యురాలు పెరుమాండ్ల మానస,నూతన కౌన్సిలర్లు పదవి బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ అధికారులు పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. చైర్ పర్సన్ సరిత, వైస్ చైర్మన్ మానస, పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులతో పాటు పాత్రికేయులను కూడా ఘనంగా సన్మానించారు.

# కోతుల సమస్యకు వినూత్న పరిష్కారం

**జమ్మికుంట, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**



ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో కోతుల సమస్య నివారణకు సర్పంచ్ రేనుకుంట్ల శ్యామల - కుమార్ వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఆన్ లైన్ లో ఎలుగుబంటి దు-స్తులు కొనుగోలు చేసి, ఓ వ్యక్తికి తొడిగించి గ్రామంలో కలియతిరిగేలా చేస్తున్నారు. ఎలుగుబంటిని చూసి భయపడిన కోతులు గ్రామం విడిచిపెడుతున్నాయని తెలిపారు. మరొక రెండు దుస్తులు తీసుకువచ్చి పూర్తిగా కోతుల సమస్య తొలగిస్తామన్నారు. గ్రామస్తులు ఈ ప్రయత్నాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగపూరి వంశీ, కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి

## పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి: కలెక్టర్ బి. సత్యప్రసాద్

**కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**

గురువారం రోజున జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం కల్లూరు లోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అధికారులకు ఆదేశించారు. తప్పనిసరిగా పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా విద్యార్థులకు వండుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, వంటలు గ్యాస్ పొయ్యి మీదనే వండాలని, కూరగాయలు తాజాగా ఉండాలని వంట సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. పాఠశాల తరగతిలో పాఠాలు బోధించే ఉపాధ్యాయుల విధానము విద్యార్థులకు బోధించే విధానంను, భోజన వసతుల గురించి విద్యార్థులతో నేరుగా అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే క్రమశిక్షణ గల విద్య అవసరమని విద్యార్థులు అనుకున్న ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కిచెన్ గార్డెన్ లో కూరగాయల




మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కోరుట్ల పట్టణ కేంద్రంలోని జెడ్పి హెచ్ ఎస్ (గర్ల్స్) పాఠశాలలో నిర్మాణంలో ఉన్న సైన్స్ ల్యాబ్ ను పరిశీలన చేసి అక్కడి ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ మరియు కాంట్రాక్టర్లతో మాట్లాడి త్వరగా ఇట్టి సైన్స్ ల్యాబ్ పూర్తి చేయాలని త్వరగా విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. తదుపరి టీజీ ఎంఎస్ కల్లూరులో పీఎం శ్రీ పథకంలోలో భాగంగా జరుగుచున్న మేజర్ అండ్ మైనర్ పనుల ప్రగతిని పరిశీలించి అక్కడి కాంట్రాక్టర్ తో మాట్లాడి వారంలోగా పనులు పూర్తి కావాలని ఆదేశించారు. అలాగే పాఠశాలలో ఎస్ఎస్సి విద్యార్థులు రాస్తున్నటు వంటి ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, డి.ఈ.ఓ రాము, తహసీల్దార్, ఎంపిడివో, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి బ్రహ్మోత్సవాలు



**రాయికల్ , ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి): )**

మండలంలోని భూపతిపూర్ గ్రామ నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిపించుటకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయినట్లు అర్చకులు వెంకట కృష్ణ తెలిపారు. వీరు మాట్లాడుతూ 20వ తేదీ శుక్రవారం నుండి 22వ తేదీ ఆదివారం వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని శనివారం 21వ తేదీ శనివారం రోజున సంతానం కాదలచిన దంపతులకు గరుడ ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ 22వ తేదీ ఆదివారం రోజున శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం, మహా అన్నదాన కార్యక్రమం రథోత్సవ కార్యక్రమం ఉంటాయని ఈ కార్యక్రమాలకి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకి పాత్రులు కాగలరని నిర్వాహకులు కోరారు.




# గంగా మాత శివపార్వతుల కళ్యాణ మహోత్సవం





**రాయికల్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**

రాయికల్ పట్టణంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం రాయికల్ చెర్ల కొండాపూర్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ గంగా మాత శివ పార్వతుల కళ్యాణం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు,ఆలయ నుండి విగ్రహాల మంగళ వాయిద్యాలతో కళ్యాణ మండపంలోకీ తీసుకవచ్చి,వేదికపై అలంకరించి బ్రహ్మణోత్తముల వేద మంత్రాల సాక్షిగా భక్తుల కోలాహలం మధ్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు,అనంతరం అన్నదానంలో వేలాది భక్తులు స్వామి వారి అన్నప్రసాదాలు స్వీకరించారు మున్సిపల్ చైర్మన్ కట్కు రవిందర్ ,వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి లు అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దేవుని నారాయణ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు తోపారపు రవిందర్,పల్లి కొండ పోచయ్య ఉట్నూరి రమేష్ ,కల్లేడ రంజిత్ ,చిట్యాల సురేష్ కౌన్సిలర్ లు కల్లెడ ధర్మపురి ,కునారపు మానస ,తోపరపు ప్రాశాంతి ,మేముల మౌనిక రాకేష్ నాయక్ పుర్రె శ్రీధర్ , పల్లి కొండ గంగాధర్, భూమేష్ ఆశన్న,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ దేవాలయ అధ్యక్షుడిగా సల్ఫల అనిల్

**కాల్వ శ్రీరాంపూర్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**





కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్నరాతుపల్లి గ్రామ హనుమాన్ దేవాలయ కమిటీ .కార్య వర్గాన్ని. గ్రామస్తుల. సమక్షంలో. గురువారం ఏకాగ్రీవంగా ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా .సల్ఫల అనిల్. గౌరవ అధ్యక్షులుగా స్థానిక సర్పంచ్ ఓల్లాల .శ్రీనివాస్. కమిటీ సభ్యులుగా రొయ్యల రమేష్ .పోతర వేణ రాజు. చిప్పరి రవి .కాలువ వెంకటరెడ్డి .కోట శ్రీనివాస్. పప్పు శివ .తోట మల్లికార్జున్. మద్దెల ఓదెలు. పొడిశెట్టి వినయ్ .అల్లంకి అశోక్. లను కార్యవర్గ సభ్యులుగా. గ్రామస్తులు .ఎన్నుకున్నట్లు తెలిపారు.

# ఘనంగా. చత్రపతి శివాజీ జయంతి



**కాల్వ శ్రీరాంపూర్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో. చత్రపతి శివాజీ. 396వ. జన్మదిన వేడుకలను. గురువారం రోజున. ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంగారు రమేష్ మాష్ట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దంతనపల్లి చిన్న స్వామి. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు .చిలువేరు సంపత్ కుమార్. మాజీ వైస్.ఎం.పీ.పీ జూకంటి శిరీష. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. నాయకులు తాండ్ర రాజేష్. తాండ్ర గోవర్ధన్. కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు.రాన వేణ క్రాంతి పాల్గొన్నారు.

# స్నేహబంధంతో సహాయం

## ఎస్ఎస్సి 2003 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆదర్శం



**వీణవంక, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**

వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామానికి చెందిన కొల్లూరి రవి ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబానికి అండగా నిలిచారు ఎస్ఎస్సి 2003 బ్యాచ్ పూర్వ విద్యార్థులు. స్నేహబంధాన్ని చాటుకుంటూ వారు రూ. 40,500 ఆర్థిక సహాయాన్ని సేకరించి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా రవి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, అవసర సమయంలో తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. పూర్వ విద్యార్థుల ఈ సహాయ చర్య గ్రామస్థుల ప్రశంసలను అందుకుంది. ఈ కార్యక్రమంలో కోమల్ రెడ్డి, సురేష్, శ్రీకాంత్, స్వామి, రత్నాకర్ రెడ్డి (పెద్ద), రాజిరెడ్డి, రత్నాకర్ రెడ్డి (చిన్న), సంతాజి, సరిత, రజిత పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



**చొప్పదండి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**

సీఎం కప్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు చొప్పదండి మండలం ఆర్నకొండ జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షితులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20 నుండి 23 వరకు హైదరాబాదులోని గచ్చిబౌలిలో ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. హాకీ విభాగంలో వడ్లూరి హరిత, అనుగుల అక్షిత ,ఎరుగుళ్ళ కీర్తి, జక్కుల స్పందన, ఫుట్బాల్ విభాగంలో సాయి చరణ్, ప్రణయ్ ఎంపికయ్యారని వివరించారు.

# ఫార్మేటివ్ అసెస్మెంట్ మార్కుల పరిశీలన చేసిన మానిటరింగ్ టీం



**రాయికల్ , ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇటిక్యాల లో గురువారం జిల్లా మానిటరింగ్ టీం సభ్యులు తాట్లవాయి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భోగ రమేష్, అల్లీపూర్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు బొమ్మకంటి రవికుమార్, రాయికల్ బాలికల ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు మండలోజు రవీందర్ పదవ తరగతి విద్యార్థుల ఫార్మేటివ్ అసెస్మెంట్ మార్కులను, సంబంధిత రికార్డులను పరిశీలించారు. అలాగే వారు పదవ తరగతి విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షలపై పలు సూచనలు చేశారు. విద్యార్థులు సమయపాలనతో పాటు క్రమశిక్షణగా చదువుపై దృష్టి సారించి, వార్షిక పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, ఆర్.యు.పి.పి జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, హనుమంతరావు, జియావుద్దీన్, ముజాహిద్, స్వర్ణలత, శ్రీలత, నీరజ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



**ధర్మారం, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా ఛత్రపతి శివాజీ యూత్ – పత్తిపాక ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి,పెన్నులు పంపిణీ చేశారు.శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ కళాశాలలో రక్తదాన శిబిరం

**కొడిమ్యాల, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు.కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించిన శిబిరంలో విద్యార్థులు,స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా 60 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డా. కె. శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యన్. ప్రవీణ్ కుమార్,కరీంనగర్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి డా.ఎం.ఎన్. రెడ్డి,ఉపాధ్యాయులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి సీఎం కప్

# నెట్ బాల్, సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక

**చొప్పదండి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
ఈనెల 20 వ తేదీ నుండి మహబూబ్ నగర్లో జరిగే సీఎం కప్ సాఫ్ట్ బాల్, నెట్ బాల్ (అండర్ 19) ఇయర్స్ విభాగంలో పాల్గొనే కరీంనగర్ జిల్లా బాలుర, బాలికల జట్లకు కు చొప్పదండి జెడ్పిహెచ్ఎస్ (బాలురు) విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. విద్యార్థులు టీ.తరుణ్, ఎం ,భీమేష్, యు .వినీత్, పి .శశికిరణ్ , పి. మౌనిక,కే. హారిక, సి. ఐశ్వర్య నెట్ బాల్ లో బి. ప్రవీణ్ కుమార్,సాఫ్ట్ బాల్ కు ఏ. నాగమణి ఎంపికైనారని వివరించారు. ఈ నెల 12వ తేదీన జిల్లా స్థాయి పోటీల లో చక్కటి ప్రతిభ కనబరిచి కరీంనగర్ జిల్లా తరపున ఆడే జట్లకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్న




విద్యార్థులను,శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణ ను అభినందిస్తూ ఈ పాఠశాలలో విద్యార్థులకు వివిధ క్రీడాంశాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గ స్థాయి పోటీల నిర్వహణ కమిటి కన్వీనర్,మండల విద్యాధికారి పి మోహన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, ,విద్యార్థులు రాష్ట్రస్థాయికి వెళ్తున్న క్రీడాకారులను అభినందించారు.

# హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్‌కి పాలాభిషేకం

**వేములవాడ, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
వేములవాడలోని హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పాలతో అభిషేకం చేశారు అనంతరం భారత దేశానికీ వారు చేసిన సేవ హిందూ సామ్రాజ్య స్థాపనలో వారి పాత్ర గురించి తెలియజేశారు ప్రతి ఒక్క హిందువు ఆ మహనీయుని స్మరించుకోవాలని చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని జరుపుకోవాలని ఈ సందర్భంగా హరిహర చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు తెలియజేశారు



# నిర్మాణ దశలోనే కూలిన ఆయిల్ పంప్ ఫ్యాక్టరీ

## గాయాల పాలైన కూలీలు.. నాణ్యత లోపమే కారణం అంటున్న పలువురు.

**కాల్వ శ్రీరాంపూర్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాత్ పల్లి గ్రామ శివారులో. నూతనంగా నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ .నిర్మాణ దశలోనే కూలడంతో .ఇద్దరు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. మారుమూల ప్రాంతంలో ఫ్యాక్టరీ నిర్మిస్తే .యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన వారు అవుతారనే సాహు ఉద్దేశంతో .ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు వెచ్చించి ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టింది .పర్యవేక్షించవలసిన .అధికారులు పర్యవేక్షణ లోపంతో నాణ్యత లోపం వల్లనే. ఈ సంఘటన జరిగినట్లు పలువురు. ఆరోపిస్తున్నారు .ఇప్పటికైనా సంబంధిత .ప్రజాప్రతినిధులు అధికారులు .చర్యలు తీసుకొని .సంబంధిత అధికారుల. పర్యవేక్షణలో. నాణ్యత లోపం లేకుండా. ఫ్యాక్టరీ నిర్మించాలని . మండల ప్రజా ప్రతినిధులు. నిరుద్యోగ .యువకులు. కోరుతున్నారు.

# చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**చొప్పదండి, ఫిబ్రవరి 19 ( ప్రజాజ్యోతి):**
చొప్పదండి మండలం కొలిమికుంటలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పాలాబి, షేకం చేసి చత్రపతి శివాజీకి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో మాచర్ల శశి కుమార్, మల్యాల మధు, బత్తిని శ్రీను , నెల్లి అనిల్, మల్యాల నగేష్ , మల్యాల లక్ష్మణ్, మల్యాల రమేష్ , చుక్కల పవన్ తదితరులు పాల్గొన్నారు.



# ముస్తాబాద్‌లో శివాజీ మహారాజు జయంతి వేడుకలు

**ముస్తాబాద్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
ముస్తాబాద్ పట్టణంలో మహాయోధుడు శివాజీ మహారాజు 396వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద నుంచి ర్యాలీగా శివాజీ మహారాజు విగ్రహానికి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, హిందూ సామ్రాజ్య స్థాపకుడు, ప్రతి స్త్రీని తన తల్లిగా భావించి మాతృమూర్తి పట్ల గల గౌరవాన్ని సమాజానికి తెలియజేసిన మహనీయుడు శివాజీ మహారాజు అని కొనియాడారు. భరతమాత ముద్దుబిడ్డగా, మూడు వందల తొంభైకి పైగా యుద్ధాలు చేసి ప్రతి యుద్ధంలో విజయం సాధించిన మహావీరుడు అని పేర్కొన్నారు. శౌర్యం, పరాక్రమం, ధర్మపాలనకు ఆయన ప్రతీక అని తెలిపారు. శివాజీ మహారాజు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వారు కోరారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, దేశ అభివృద్ధి కోసం ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రాంత అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి ఊరేగింపులో పాల్గొనడం తమకు ఎంతో



ఆనందంగా ఉందని వారు తెలిపారు.